తెలుగు దినపత్రిక

ప్రభాత

jayabheridaily.com

# జయభేరి


సంపుటి : 01
సంచిక : 118

పేజీలు : 6
వెల : 4

మల్కాజిగిరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

బుధవారం, 15-11-2023


## జయభేరి అక్షర తూటా



ఇసుక కుప్పలు
మోసినోడు ఎవడు!?

ఖాళీ జాగలు కబ్జాలు చేసింది ఎవడు!?
మొక్కల పేరుతో కాసులు దండుకుంది ఎవడు..!?
ప్రాజెక్టుల పేరుతో కరెన్సీ కట్టలు దాచుకుంది ఎవరు!?

డ్వాక్రా మహిళలకు బీడీ కార్మికులకు
వడ్డీ లేని రుణాలు వచ్చినయా!?
మద్యం ఏరులై పారుతున్నది మన తెలుగు రాష్ట్రంలో ఎక్కడ!?

పదేండ్ల తెలంగాణలో ఎవరు అభివృద్ధి చెందింది!?
ఎవరు తెలంగాణ కోసం కష్టపడ్డరు...!?

ఏమో నాకు తెలవదు..! మీరే చెప్పాలే..!?

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889



# ఇందిరను గెలిపించండి

## డిగ్రీ కాలేజ్ తో పాటు 100 పడకల ఆస్పత్రికి నాది గ్యారంటీ

### వైన్స్ , బార్లు, బెల్ట్ షాపులు పెట్టి.. పేదోళ్ల బతుకులు కొల్లగొడుతున్నాడు కేసీఆర్

**జయభేరి, వరంగల్, నవంబర్ 14 :**

స్టేషన్ ఘన్పూర్లో ఇందిరను గెలిపించాల్సిన బాధ్యత తన భుజాల పై ఉందన్నారు టీపీసీసీ రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ విజయభేరీ సభ స్టేషన్ ఘన్పూర్లో జరిగింది. కేసీఆర్ ముఖ్యమంత్రి ఐనా తర్వాత.. రాజయ్య లాంటి వారు ఎమ్మెల్యే అయిన తర్వాత ఆడపడుచులకు కాలు బయ టపెట్టాలంటే భయపడుతున్నారన్నారు రేవంత్ రెడ్డి. ఆడబిడ్డ విషయంలో కడియం శ్రీహరి, రాజయ్య లు మాట్లాడే పద్ధతిలో మాట్లాడాలన్నారు. శ్రీహరి సంగతి రాజయ్య చెప్పిండు, రాజయ్య సంగతి శ్రీహరి చెప్పిండన్నారు రేవంత్ రెడ్డి. వారిద్దరి గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదని, రాజయ్య గురించి... ఆయన రాజయ్యనా కృష్ణయ్యానా మనం చెప్పాల్సిన పనిలేదన్నారు. సొంత పార్టీ నాయకులకే వారిపై నమ్మకం లేదు అన్నారు రేవంత్ రెడ్డి. డిగ్రీ కాలేజీ లేదు, 100 పడకల ఆస్పత్రి లేదని, ఇందిరమ్మ ను గెలిపించండి, డిగ్రీ కాలేజ్ తో పాటు 100 పడకల ఆస్పత్రికి నాది గ్యారంటీ అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సం వత్సరంలోనే నిర్మించే బాధ్యత నాది అని ఆయన అన్నారు. రెండు సంవత్సరాలలో కేసీఆర్ హరీష్‌రావు, కవితమ్మ, రాజయ్య, కడియం శ్రీహరి లు పిచ్చి కుక్కల లెక్క తిరుగుతున్నారని, మొదటిసారి మంత్రివర్గంలో మహిళలకు స్థానం లేదన్నారు. రెండవసారి మంత్రివర్గంలో మాదిగలకు స్థానం లేదని, బీఆర్ఎస్ పార్టీ ఆరుగురు మహిళలకు టికెట్ ఇస్తే... కాంగ్రెస్ పార్టీ 12 మంది మహిళలకు టికెట్ ఇచ్చిందన్నారు. తెలంగాణ బడికి పోయే పోరడు... మీరు సీసా పట్టుకుని బజారులో తిరుగుతుండని, వైన్స్ , బార్లు, బెల్ట్ షాపులు పెట్టి... పేదోళ్ల బతుకులు కొల్లగొడుతున్నాడు కేసీఆర్ అని ఆయన అన్నారు.

దద్దమ్మ దయాకర్ రావు, ఊసారబెల్లి దయాకర్ రావు చుట్టపొడని మంత్రి పదవి ఇచ్చిండ న్నారు. దద్దమ్మ దయాకర్ రావు, కడియం శ్రీహరిలు సక్కనైన ఇద్దరిదీ ఒకటే ఊరన్నారు. తెలంగాణ ప్రభుత్వం మనం ఎన్నుకున్న ప్రభుత్వం కాదని, మనల్ని దోచుకున్న ప్రభుత్వం... దండుపాళ్యం ప్రభుత్వమన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగుల ను అడవి లో అన్నలు కావ డానికి... కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వలేనన్నారు. పాపం చెల్లింది.. కెసిఆర్ వి 100 తప్పులు పూర్తయ్యాయి.. ఎన్నికల్లో కేసీఆర్ ను బొంద పెట్టాలి.. ఇందిరమ్మ రాజ్యం రావాలని, స్టేషన్ ఘనపూర్ లో ఇందిరమ్మను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ వస్తే.. రైతు బంధు, కళ్యాణ లక్ష్మి ఏది బంధు కాదన్నారు రేవంత్ రెడ్డి.

## ఎలన్ మస్క్ పై మూవీ



**జయభేరి, న్యూయార్క్, నవంబర్ 14 :**

ఎక్స్ (గత పేరు ట్విట్టర్) ఓనర్ ఎలాన్ మస్క్, ప్రపంచ టెక్ పరి శ్రమలోని అత్యంత అసాధారణ వ్యక్తుల్లో ఒకరు. మస్క్ మామ ప్రొఫెషనల్ లైఫ్, తీసుకునే నిర్ణయాలు, చేసే కామెంట్లు, పలికించే హావభావాలతో పాటు అతని వ్యక్తిగత జీవితం కూడా ఎప్పుడూ వార్తల్లో హెడ్లైన్గా ఉంటుంది. ఇప్పుడు, ఎలాన్ మస్క్ జీవిత చరిత్ర వెండితెర పైకి ఎక్కబోతోంది.ఈ టెక్ మొఘల్ జీవిత చరిత్ర ఇప్పటికే పుస్తకం రూపంలో వచ్చింది, దాని పేరు ఎలాన్ మస్క్. వాల్టర్ మిగతా 2 లో

## దీపావళి ఎఫెక్ట్

### మళ్లీ మొదటికొచ్చిన కాలుష్యం



**జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 14 :**

ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయుకాలుష్యం నుంచి వర్షం ఉప శమనం కలిగించిందని సంతోషపడేలోపే మళ్లీ కాలుష్యం స్థాయులు పెరిగాయి. వాయు కాలుష్యాన్ని మరింత పెంచే ప్ర మాదకర రసాయనాలతో కూడిన బాణాసంచాపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధించినా సరే.. నగరంలో ఎక్కడిక క్కడ టపాసుల విక్రయాలు, కొనుగోళ్లు, వినియోగం యదే చ్ఛగా సాగాయి. ఫలితంగా వాయుకాలుష్యం మళ్లీ పెరిగి ప్రమాదకర స్థాయికి చేరుకుంది. దీంతో మిగతా 2 లో



## హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆర్

3 లో

# మనం వేసే ఓటు కుటుంబం భవిష్యత్తు నిర్ణయిస్తుంది

### పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

**జయభేరి, పాలకుర్తి, నవంబర్ 14**

మనం వేసే ఓటు మన రాష్ట్రం, నియోజకవర్గం, కుటుంబం యొక్క భవిష్యత్తు నిర్ణయిస్తుంది. ఆలవోకగా, నాలుగు డబ్బులు, రెండు సీసాలు ఇచ్చిండని ప్రలోభాలకు గుర్తై ఓటు వేయొద్దు. అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు కూర్చుని చర్చించి ఓట్లు వేసినప్పుడే ప్రజలు గెలుస్తారు. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వచ్చినట్లు అని కేసీఆర్ పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడుస్తుంది. కానీ ఈ దేశంలో ప్ర జాస్వామ్య ప్రక్రియలో రావాల్సినంత పరిణితి రాలేదు. ఎలక్షన్లు అనగానే సీటీలు, డప్పులు, అబద్దాలు, అభాండాలు, ఆరోపణలు, గోల్ మాల్, పిచ్చి పిచ్చి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎలక్షన్లు చాలాసార్లు వచ్చాయి. చాల మందిని గెలిపించారు. ఇక ఈ 30న ఓట్లు పడుతాయి. 3న లెక్కిస్తారు. అక్కడికి కథ అయిపోతది. ఎన్ని కలు వచ్చినప్పుడు పార్టీకి ఒకరు నిలబడుతారు. తప్పకుండా మీరు నిలబడ్డ వ్యక్తుల మంచి చెడ్డా, వాళ్ల మిగతా 2 లో





2 లో

## కాళ్లు కడిగి మీ రుణం తీర్చుకుంటా

ప్రజలలో ఉండి ప్రజల కోసమే పని చేస్తా..
గెలిపిస్తే నిరంతర అభివృద్ధికి కృషి చేస్తాను..
బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

# అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలే..!

2 లో





## దేనికైనా టైమ్ రావాలి!

6 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## మీ రుణం తీర్చుకుంటా

మంత్రిని ఎదిరించిన పాచ్య నాయక్ తండ మహిళల కాళ్లు కడిగి నెత్తిన చల్లుకున్న బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్. అభివృద్ధిపై మంత్రిని నిలదీసి ఊరు నుంచి తరిమి కొట్టిన ప్రతి ఒక్కరికి కాళ్లు కడిగి మీ రుణం తీర్చుకుంటానని బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం చివ్వెంల మండలం పాచ్య నాయక్ తండా లో పలువురు మహిళల కాళ్లు కడిగి ఆ నీటిని నెత్తిన చల్లుకొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ గ్రామ ప్రజలు ఏ విధంగానైతే మంత్రి జగదీష్‌రెడ్డిని అభివృద్ధిపై నిలదీశారో, నేను కూడా ఆ విధంగానే పోరాటం చేశానని అన్నారు. అభివృద్ధిపై పోరాటం చేస్తే ఒక్కరోజులోనే 75 అక్రమ కేసులు నమోదు చేయించి ఇబ్బందులకు గురి చేశాడని అన్నారు. గ్రామాలలో కూడా జగదీష్‌రెడ్డిని అభివృద్ధిపై నిలదీస్తున్న, ప్రజలు మొఖం మీదనే ఓట్లు వేయమని చెబుతున్నా సిగ్గు లేకుండా ఓట్లు అడుగుతున్నారని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. జానన్న రావాలి... దొరల పెత్తనం పోవాలనే నినాదం నియోజకవర్గ వ్యాప్తంగా మారుమోగిపోతుందని పేర్కొన్నారు. సద్దల చెరువు కట్టమీద ఐదు కోట్లు ఖర్చుపెట్టి 95 కోట్లు మంత్రి వెనకేసుకున్నాడని అన్నారు. ఈ సమావేశంలో ఐలాపురం సర్పంచ్ బోడబట్ల సునీత శ్రీను, కౌన్సిలర్లు దిరావత్ నీలాబాయి లింగ నాయక్, గండూరి రాధిక రమేష్, మాజీ ఎంపిటీసీ గడ్డం సైదులు, కుంభం నాగరాజు, మీరా అక్బర్, దేశబోయిన సురేష్‌యాదవ్, శ్రావణపల్లి లలిత, పెరుమాళ్ళ కవిత ధరావత్ సుధాకర్, కిరణ్, సురేష్, అనిల్, వీరన్న, రవి, బాల తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలే..!

ప్రజల శ్రేయస్సు, వారి సంక్షేమం కోసం పరితపించే నాయకుడికి మంచి గుణం ఉండాలి.. ఆపద వస్తే నేనున్నాననే భరోసా కల్పించే నేత కావాలి.. మంచి మానవత్వం.. స్పందించే హృదయం.. మరెన్నో సుగుణాలు కలిగిన నాయకులు అందే బాబన్న అని.. నేడు మీ ఆశీర్వాదం కోసం మీ ముందుకు వచ్చారు.. మంచి మనసుతో దీవించి ఓటు అనే వజ్రాయుధంతో గెలిపిస్తే ఈ గడ్డపై మీ రుణం తీర్చుకుంటాడని.. ఆలోచించి ఓటు వేయాలని రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఈ మేరకు రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందె బాబయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. సద్దులు తిన్నకాడా.. పత్తులు ఏరే కాడ.. నాట్లు నాటే కాడ మన ఆడబిడ్డలేనని.. అందే బాబన్నను గెలిపిస్తే.. ఆడబిడ్డల బాధను, దుఃఖాన్ని తీర్చుతాడని రాజేందర్ భరోసా కల్పించారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీల నాయకులు వస్తుంటారని.. ఓట్లు దండుకునే నాయకుడు వస్తే ఆగమైపోతాము అమ్మ తస్మాత్ జాగ్రత్త.. అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలేనన్న వాస్తవాన్ని గ్రహించాలని ప్రజలకు నొక్కి చెప్పారు. ఎన్నికలంటే ఒక తంతుగా భావించవద్దని, బతుకుల బాగు కోసం ఉన్న ఏకైక ఆయుధం ఓటు హక్కు అని గుర్తు చేశారు. 14 ఏళ్ళు తెలంగాణ ఉద్యమ బిడ్డగా, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా మీకు సుపరిచితమే అంటూ పేర్కొన్నారు. తనపై అనేక సార్లు కేసులు పెట్టి జైలకు పంపితే జైలు జీవితాన్ని మీకోసం గడిపానని పేర్కొన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం మంత్రిగా తన బాధ్యతలు ప్రజల కోసం నిర్వర్తించడం జరిగిందని, కానీ తనను పనికిరాని వానిగా నిందలు మోపి పార్టీ నుంచి బయటకు పంపే కుట్రలు కేసీఆర్ చేశాడని ఆరోపించారు. తనను వాటి నుండి పదవుల నుండి బయటికి పంపినప్పుడు నాకు సంగీభావంగా ఉన్నది అందె బాబన్న అని, రాజేందర్‌తో ఎందుకు వెళ్తున్నావ్ బాబన్న.. నీకు భవిష్యత్తులో ఎమ్మెల్సీ పదవి ఇస్తానని కెసిఆర్ అన్నప్పుడు.. మా జాతి బిడ్డకు అన్యాయం జరిగిందని, నాకు పదవులు ముఖ్యం కాదు.. బాధ్యతలు ముఖ్యం కాదు మా జాతి బిడ్డకు అన్యాయం జరిగింది అండగా ఉంటానని తెగేసి చెప్పిన నాయకుడు బాబన్న అని ప్రశంసించారు. ప్రజలకు సేవ చేయడానికి 6 ఫీట్ల హైట్ అవసరం లేదు.. కులం, డబ్బులతో సంబంధం లేదన్నారు. తలరాతలు మన బతుకులు మార్చడానికి బలమైన ఆయుధం ఓటు హక్కు అని గుర్తు చేశారు. దానిని సరిగ్గా సద్వినియోగం చేసుకున్నప్పుడే భవిష్యత్తులో వెలుగులు విరజిమ్ముతాయని వ్యాఖ్యానించారు. కుల సంఘాలకు భవనాలు, దావత్తులు, బిర్యానిలు పంచి మాయమాటలు చెప్పి ఓట్లు వేసుకొనిపోయి మన బతుకులను ఛిద్రం చేస్తున్న విషయాన్నీ మర్చిపోవద్దని విజ్ఞప్తి చేశారు. 2014 తెలంగాణ వస్తే కెసిఆర్ మన బతుకులు ఆగం కావడానికి, బీదరికం ఉండందానికి ప్రధాన కారణం ఆంధ్ర నాయకత్వమని, బంగారు తెలంగాణ నిర్మించు కుందామని ప్రగల్బాలు పలికిన మాటలు వాస్తవం కదా అనికెసిఆర్ ను ఉద్దేశించి గుర్తు చేశారు. నేడు, నీళ్ళు నిధులు, నియామకాలు, కెసిఆర్ కుంటుంబానికి మాత్రమే పరిమితమయ్యాయని ఆవేదన చెందారు. గరీబోళ్లకు పేదలకు కావాల్సింది సొంతింటి కల అని, డబ్బా ఇండ్లు కాదు డబల్ బెడ్ రూమ్లు కట్టిస్తానని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని మండిపడ్డారు. రెండవ సారి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ కు 88 సీట్లను 2 రెబల్ సీట్లు గెలిపిస్తే 12 కాంగ్రెస్ సిట్లను డబ్బుతో కొనుగోలు చేశారని ఎద్దేవ చేశారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ప్రగతి భవన్ కు, ఫామ్ హౌస్ కే సీఎం పరిమితమయ్యారని దుయ్యబట్టారు. కల్యాణ లక్ష్మి చెక్కులు కోసం సంవత్సరానికి 2,500 కోట్ల రూపాయలు, ఆసరా వింతవు పెన్షన్లు, అయ్యే వ్యయం 11 వేల కోట్లు, రైతులకు ఇచ్చే రైతుబంధు 11 వేల కోట్లు, రైతు బీమా రూ 1500 కోట్లు.. మొత్తం కలిపేతే 26 వేల కోట్లు మాత్రమేనని.. కాని మీ ఊర్లలో, తండలలో సారా తాగి సచ్చి పోతున్నారని, తండాలలో, గ్రామాలలో సారాయి బట్టీలను నిర్మూలిస్తానని చెప్పి తీరా నేడు వాటి స్థానంలో విచ్చలవిడిగా బెల్టు షాపులకు ప్రభుత్వం అనుమతి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ లాభార్జనే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆక్షేపించారు. షాద్ నగర్ నియోజకవర్గం నిరుద్యోగులకు ఉపాధి కల్పించే బాధ్యత తనదేనని ఈటల రాజేందర్ సభలో వాగ్దానం చేశారు. నిండు మనసుతో అందే బాబన్నను ప్రజలందరూ దీవించాలని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా పార్టీ రాతసారధి బొక్క నర్సింలు, రాష్ట్ర నాయకులు నెల్లి వర్ధన్ రెడ్డి, పార్టీ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, భూపాలచారి, నరేందర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, సూర్యనారాయణ, అశోక్ గౌడ్, వెంకటేష్ గుప్తా, అంచ రాములు, కుడుముల బాలరాజ్, వెంకటేష్, నర్సింహా రెడ్డి, మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎలన్ మస్క్ పై మూవీ

ఐజాక్సన్ ఆ బుక్ రాశారు. సౌత్ ఆఫ్రికాలోని ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన మస్క్, ప్రపంచ కుబేరుడిగా ఎలా ఎదిగారు, తన వృత్తిగత జీవితంలో ఎలాంటి విజయాలు సాధించారు, ఏ సవాళ్లను ఎదుర్కొన్నారు, నిర్ణయాలు ఎలా తీసుకునేవారు, వ్యక్తిగత జీవితం ఎలా సాగింది వంటి అంశాలు ఈ పుస్తకంలో పుష్కలంగా ఉన్నాయి. మస్క్ మామ పర్సనల్ హిస్టరీ పుస్తకంలోని అక్షర రూపాన్ని దాటి సిల్వర్ స్క్రీన్ మీద దృశ్య రూపంలో కనువిందు చేయనుంది. హాలీవుడ్ చిత్ర నిర్మాణ సంస్థ A24, వాల్టర్ ఐజాక్సన్ నుంచి ఎలాన్ మస్క్ బయోపిక్ హక్కులు దక్కించుకుంది. ఈ సినిమా తీయడానికి, ప్రఖ్యాత దర్శకుడు డారెన్ అరోనోఫ్స్కీతో కలిసి A24 పని చేస్తుంది.ఐజాక్సన్, ఆపిల్ కోఫౌండర్ స్టీవ్ జాబ్స్ జీవిత చరిత్రను రాశారు. దానిని 2015లో దానిని సినిమాగా తీస్తే హిట్ అయింది. ఇందులో, మైఖేల్ ఫాస్బెండర్ ఆపిల్ సీఈవోగా నటించారు.డారెన్ అరోనోఫ్స్కీ, "రిక్వియమ్ ఫర్ ఎ డ్రీమ్" (2000), "బ్లాక్ స్వాన్" (2010), "మదర్!" (2017) వంటి సినిమాలను డైరెక్ట్ చేశారు. బ్రెండన్ ఫ్రేజర్ ప్రధాన పాత్రలో, గత సంవత్సరం ఆస్కార్కు పోటీ పడిన "ది వేల్" మూవీకి కూడా డారెన్ ఆర్నోఫ్స్కీ దర్శకత్వం వహించారు. ఇప్పుడు, టెస్లా (Tesla) అధినేత ఎలాన్ మస్క్ జీవిత కథను చెప్పే సవాలును స్వీకరించారు. సంక్లిష్టమైన కథలను కళాత్మకంగా, ఆకట్టుకునే విధంగా తీస్తాడని డారెన్ అరోనోఫ్స్కీకి హాలివుడ్లో పేరుంది. ఇప్పుడు తీయబోయే ఎలాన్ మస్క్ జీవిత చరిత్రలో, మస్క్ వృత్తిగత, వ్యక్తిగత వివరాలు ఉంటాయని తెలుస్తోంది. అయితే, కీలకమైన మస్క్ పాత్రలో ఎవరు నటిస్తారనే వివరాలు ఇంకా బయటకు రాలేదు.ఎలాన్ మస్క్, 2002లో స్పేస్‌ఎక్స్ను, 2003లో టెస్లాను స్థాపించారు. ఆ తర్వాత ది బోరింగ్, న్యూరాలింక్, సోలార్ సిటీ వంటి కంపెనీలను ఏర్పాటు చేశారు. తాను స్థాపించిన కంపెనీలు, వాటి విజయాల్లో కీలక పాత్ర పోషించిన దూరదృష్టి గల వ్యాపారవేత్తగా ఎలాన్ మస్క్ ప్రయాణాన్ని వెండితెరపై A24 ఆవిష్కరిస్తుంది. ప్రస్తుతం ప్రపంచంలోని అత్యంత సంపన్న వ్యక్తి అయినా మస్క్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ట్విటర్ను గత ఏడాది 44 బిలియన్ డాలర్లకు కొన్నారు, ఆ నిర్ణయం వివాదాస్పదంగా మారింది. ఆ తర్వాత, ట్విట్టర్ పేరును ఎక్స్గా (X) రీబ్రాండింగ్ చేసి మరోమారు తన ఆలోచన శైలిని ప్రపంచానికి చాటారు. ఈ చిత్రం ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. మస్క్ జీవితాన్ని ఆన్‌స్క్రీన్ మీద చూడడానికి సినీ ప్రియులు, టెక్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ప్రాజెక్టును A24 చేపట్టడం, అరోనోఫ్స్కీ దర్శకత్వం వహిస్తుండడంతో, ఎలాన్ మస్క్ మూవీ మీద ఇప్పట్నుంచే చాలా అంచనాలు ఉన్నాయి.

# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి

జయభేరి, సూర్యాపేట :

ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు అధికారులతో సమీక్షా సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పోలీసు పరశీలకు వెస్ట్ బెంగాల్ రాష్ట్ర క్యాడర్ డిఐజి ఫర్హత్ అబ్బాస్ ఐపీఎస్. పోలీసు పరశీలకులకు ఎస్పి జిల్లా వివరాలు వివరించారు. ఎస్పీ వివరాలు తెలియపరుస్తూ.. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎన్నికల నియమావళికి లోబడి పోలీసు విధులు నిర్వహిస్తున్నాం, జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గాలకు పోలీసు నోడల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగినది. ఎన్నికల విధులపై పోలీసు అధికారులకు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాం. అంతరాష్ట్ర సరిహద్దు వెంట జిఎస్టీ, రెవెన్యూ, ఫారెస్ట్, ఎక్సైజ్ శాఖలతో కలిసి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశాం, ట్రబుల్స్ మాంగర్స్ ను బైండోవర్, సమస్యాత్మక పోలింగ్ గ్రామాల్లో రక్షణ చర్యలు, వాహనాల తనిఖీలు, కేంద్ర బలగాల సద్వినియోగం, ఫ్లయింగ్ స్క్వాడ్, స్ట్రైకింగ్ పోర్ట్స్, ఎంసిసి, స్టాటిక్ సర్వే లైన్స్ టీమ్ పని విధానం, సోషల్ మీడియా మానిటరింగ్ మొదలగు అంశాల గురించి తెలిపినారు.. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ప్రణాళిక ప్రకారం రక్షణ చర్యలు తీసుకున్నాం. గత ఎన్నికలలో నేరాలకు పాల్పడిన, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న సుమారు 3000 మందిని ముందస్తుగా బైండోవర్ చేశాం, తనిఖీల్లో 2 కోట్ల 99 లక్షల నగదు, 17 లక్ష 29 వేల విలువగల 3511 లీటర్ల మద్యం, సారా తయారీ బెల్లం మరియు పట్టిక, 1 కోటి 29 లక్షల విలువగల 283



గ్రాముల బంగారం, 140 కేజీ ల సిల్వర్, 1 కోటి 6 లక్షల విలువగల ఎలక్ట్రానిక్ వస్తువులు, దుస్తులు, 50 లక్షల విలువగల 200 kg ల గంజాయి సీజ్ చేశాం, 143 లైసెన్స్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం, 376 వారెంట్ లు ఎక్జీక్యూట్ చేశాం, సివిజిల్ ద్వారా వచ్చిన పిర్యాదు లపై త్వరగా స్పందిస్తున్నాం, కేంద్ర భలగాలతో ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత, ఓట్ల కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు అంచల భద్రత ఏర్పాటు చేస్తున్నాము, సోషల్ మీడియా పై మానిటరింగ్ చేస్తున్నాము అనుచిత పోస్ట్ లు పెట్టిన వారిపై 2 కేసులు నమోదు చేశాం, గ్రామాల్లో పట్టణాల్లో పోలీసు కవాతు నిర్వహించి ప్రజల్లో ధైర్యన్ని కల్పిస్తున్నాం అని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీసు పరశీలు డిఐజికి ఎస్పీ వివరించారు.

ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ.. బాగా పనిచేస్తున్నారు. ఎలక్షన్ వరకు అప్రమత్తంగా ఉండడం చాలా ముఖ్యం. ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి. పోలీసు సిబ్బందికి సూచనలు చేసిన పోలీసు పరశీలకు డిఐజి ఫర్హత్ అబ్బాస్ ఐపీఎస్. ఫర్హత్ అబ్బాస్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్నికల నిర్వహణలో పోలీసు బందోబస్తు ఏర్పాట్లను, ఎన్నికల నిర్వహణలో రక్షణ ప్రణాళికను పరిశీలించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో బాగా పని చేస్తున్నారు, రానున్న 16 రోజులు చాలా ముఖ్యమైనవి, చాలా బాగా పని చేయాలి, సమస్యలు రాకుండా పారదర్శకంగా పని చేయాలి, ఏదైనా సమస్య వస్తే సంభందిత అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గల గ్రామాలలో నిఘా కట్టుదిట్టం చేయాలని, చెక్ పోస్ట్ లో వాహనాల తనిఖీలు చేస్తూనే ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాలను అడ్డుకోవాలని కోరారు. విధుల నిర్వహణపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండి ఎన్నికల ముందు 48 గంటల్లోపు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, 24 గంటల లోపు ఎలాంటి చర్యలు తీసుకోవాలి పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై ప్రతి ఒక్కరికి క్లారిటీ ఉండాలి అని ఆదేశించారు. సమస్య సృష్టించే ట్రబుల్ మాంగర్స్ ను గుర్తించి ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కల్పించి మళ్ళీ నేరాలకు పాల్పడకుండా ముందస్తు బైండోవర్ చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల దృష్ట్యా చిన్న సంఘటనలకు కూడా అవకాశం ఇవ్వకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్నాం. ఎన్నికల వరకు అప్రమత్తంగా పని చేస్తాం ప్రతి ఓటరుకు రక్షణ కల్పిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తాం అని తెలిపినారు. ఎలాంటి హోదాలో ఉన్న సమస్యాత్మక వ్యక్తిగా గరిస్తే ఆలాంటి వారిని కూడా వెంటనే బైండోవర్ చేస్తున్నాం. ట్రబుల్స్ మాంగర్స్ ను పిలిపించి అవగాహన కల్పిస్తున్నాం. పోలీసు పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుని, పారదర్శకంగా కేసులు చేస్తున్నాము. అధికారుల మధ్య సమాచార, సమన్వయ లోపం లేకుండా పని చేస్తాం అని ఎస్పీ వివరించారు. ఈ సమావేశం నందు అదనపు ఎస్పి నాగేశ్వరరావు, డిఎస్పీ లు నాగభూషణం, ప్రకాష్, రవి, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ మహేష్, జిల్లాలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# బిఎస్పీలో చీదేళ్ల నుంచి చేరిక

జయభేరి, సూర్యాపేట :

సూర్యాపేట నియోజకవర్గం పెన్ పహాడ్ మండలం చీదేళ్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ పోలోజు విశ్వనాథ చారి , ఆకారపు వీర బ్రహ్మ చారితో పాటు పది కుటుంబాలు బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో బిఎస్పి పార్టీలు చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి పార్టీ జిల్లా నాయకులు ఆవుల అంజయ్య, ఐలాపురం సర్పంచ్ బోడబట్ల సునీత శీను, గడ్డం సైదులు, దేశ బోయిన సురేష్, ధనావత్ జ్యోతి, చింతకాయల జానయ్య తదితరులు పాల్గొన్నారు.



▶▶ మొదటిపేజీ తరువాయి

## మనం వేసే ఓటు కుటుంబం భవిష్యత్తు నిర్ణయిస్తుంది

ఆలోచన, ఏం పనులు చేస్తారు అని ఆలోచించాలి. అభ్యర్థుల గుణగణాలు చూడాలి. వీటన్నింటి కంటే ముఖ్యమైంది ఒకటి ఉంటది. ఓట్ల కౌంటింగ్ కాగానే అయిపోదు. ఇక్కడ గెలిచే అభ్యర్థి యొక్క రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడుతుంది. ఆ ప్రభుత్వం మంచిదైతే వచ్చే ఐదేండ్లు మంచి జరుగుతది. మంచి ప్రభుత్వం ఏర్పడకపోతే.. ఆగమైపోతం అని కేసీఆర్ అన్నారు. అభ్యర్థుల గురించి మాత్రమే కాదు.. వారి వెనుకున్న పార్టీల గురించి ఆలోచించాలి. నడవడిక చూడాలి. వారికి అధికారం ఇస్తే ఏం చేశారు..? ఏం చేస్తారు..? అనేది చూడాలి. బీఆర్ఎస్ మీ కండ్ల ముందరనే పుట్టిన పార్టీ. తెలంగాణ హక్కులు, ప్రజలను కాపాడడం కోసం పుట్టింది. కాంగ్రెస్, బీజేపీ చరిత్ర మీకు తెలుసు. ఈ పదేండ్లు బీఆర్ఎస్ ఏం చేసింది. గతంలో అధికారంలో ఉండి 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఏం చేసిందనేది విచారించాలి అని కేసీఆర్ సూచించారు. పదేండ్ల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. ఈ పదేండ్లలో పాలకుర్తిలో ఎంతో మార్పు వచ్చింది. పాలకుర్తి నుంచి వేలాది మంది వలస పోయారు. ఇప్పుడు వేరే రాష్ట్రం నుంచి వచ్చి వరి నాట్లు వేస్తున్నారు. ఇవన్నీ బేరీజు వేయాలి. కాంగ్రెస్ ఎందుకు ఈ పని చేయలేదు. ఉద్యమ సమయంలో చాలాసార్లు పాలకుర్తికి వచ్చాను. నాడు ఎస్సారెస్పీ కాల్వల్లో గడ్డి చెట్లు మొలిచి కూలిపోయి ఉండే. నీళ్లు వస్తాయనే ఆశ లేకుండే. దేవాదుల పూర్తి చేసి కాళేశ్వరం కట్టి నీళ్లు తీసుకువస్తే ఇవాళ లక్షా 30 వేల ఎకరాలకు నీళ్లు పారుతున్నాయి. మంచిగా బతుకుతున్నారు అని కేసీఆర్ తెలిపారు.

## దీపావళి ఎఫెక్ట్

క్లౌడ్ సీడింగ్ ద్వారా కృత్రిమ వర్షం కురిపించే యత్నాలను ఢిల్లీ ప్రభుత్వం ప్రారంభించింది. సుప్రీంకోర్టుకు అందజేసిన అఫిడవిట్లో ఈ అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం, కృత్రిమ వర్షంతో కాలుష్యాన్ని కట్టడి చేయాలని చూస్తోంది.ఢిల్లీ సహా ఉత్తరాదిన అనేక నగరాలను శీతాకాలంలో తీవ్రమైన వాయుకాలుష్యం వేధిస్తోంది. పంజాబ్, హర్యానా సహా ఇరుగు పొరుగు రాష్ట్రాల్లో ఖరీఫ్ పంట ముగిసిన తర్వాత పంటవ్యర్థాలను తగులబెట్టడం వల్ల పరిస్థితి మరింత జఠిలంగా మారుతోంది. దీపావళి పర్వదినం సందర్భంగా వినియోగించే బాణాసంచా ఢిల్లీ గాలిని మరింత విషతుల్యంగా మార్చుతోంది. ఈమధ్య కాలంలో చైనా నుంచి అక్రమమార్గాల్లో దిగుమతి చేసుకుంటున్న టపాసుల్లో అత్యంత ప్రాణాంతక రసాయన మిశ్రమాలున్నాయని అనేక అధ్యయన నివేదికలు తేల్చాయి. ఈ సందర్భంగా తొలుత చైనా టపాసులపై, ఆ తర్వాత కాలుష్యాన్ని వెదజల్లే టపాసులపై న్యాయస్థానం నిషేధం విధిస్తూ వచ్చింది. గ్రీన్ క్రాకర్స్ పేరుతో కాలుష్యాన్ని వెదజల్లని టపాసులకు మినహాయింపునిచ్చింది. ఈ ముసుగులో వ్యాపారుల నుంచి వినియోగదారులు కాలుష్యకారక టపాసులను వినియోగించి కాలుష్యం పెరగడానికి కారణమవుతున్నారు.ఢిల్లీలో సూర్యోదయాన్ని సైతం అడ్డుకునేస్థాయిలో వాయుకాలుష్యం, పొగమంచు కలిసిపోయాయి.

# ప్రతి గడపని తడుతూ ప్రతి తల్లికి బొట్టు పెడుతూ

### బీఎస్పీకి ఓటు వేయాలను బట్టే రేణుక జానయ్య యాదవ్ అభ్యర్థన

జయభేరి, సూర్యాపేట :

నేడు ఉండ్రుగొండా గ్రామంలో గడపగడపకు ప్రచారంలో భాగంగా ప్రతి గడపను తట్టుతూ ఓటు విలువ గురించి ఓటు కోసం ఓటు హక్కు కల్పించిన మహనీయుల అమూల్యమైన త్యాగాన్ని గురించి వివరిస్తు ప్రతి ఒక్కరిని ఓటు చైతన్యం చేస్తూ అగ్రవర్ణ పార్టీలు నేడు మన బహుజనులను ఓటు బ్యాంకుగా మలుచుకొని మనలను బిచగల్లగా చేస్తున్న పాలకులను తరిమి కొట్టాలి అని 95% ఉన్న మన బహుజనులమంతా ఏకమవ్వాలి అని రేపు జరగబోయే 30వ తారీఖున ఎనికల్లో మన బహుజన బిడ్డ వట్టే జానయ్య యాదవ్ బహుజన వాదంతో ఉక్కు మహిళ మాయావతి



ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సారథ్యంలో బహుజన్



సమాజ్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నారు. కనుక మన వట్టే జానన్నకు ఓటు వెసుకుంట్టే మన బిడ్డకు వేసుకుంట్టటే మనం ఎమ్మెల్యే గా గెలుచినట్టే మనకోసం కొట్లాడే గొంతు కౌతాడు కాబట్టి ప్రతి ఒక్కరు ఏనుగు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారి సతీమణి వట్టే రేణుక యాదవ్ ఉండ్రుగొండ ప్రజానీకానికి విన్నవించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు పార్టీ జిల్లా నాయకులు బి. అప్రు నాయక్, నాయకులు అదే విధంగా మహిళ నాయకురాలు శోభ, మాండ్ర నాగమణి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో మోసం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

జయభేరి, సూర్యాపేట :

సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని పెన్ పహాడ్ మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగారపు నాగార్జున ఆధ్వర్యంలో 1000 మంది కార్యకర్తలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు రాజీనామా చేసి మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో బి ఎస్ పి పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలు మోసం చేసి రెండుసార్లు అధికారంలోకి వచ్చిందని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. అబద్దాలతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలంటే బహుజనులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి బడుగు బలహీన





వర్గాల అభివృద్ధి కోసం బహుజన సమాజ్ పార్టీలో చేరారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని, బిఎస్పి పార్టీలో చేరినట్లు తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ గెలుస్తుందని ముందుగానే ఊహించిన మంత్రి జగదీష్ రెడ్డి అధికారం ఉందని ధైర్యంతో అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికల దగ్గర పడుతుండడంతో పథకాల పేరుతో మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో పెరుగు గురవయ్య, పెరుగు సైదులు, షేక్ మహబూబ్, ఎల్లంల వెంకన్న, గంజి వెంకన్న, జంజిరాల శ్రీను, జాన్ బి, పెరుగు లక్ష్మి, గజ్జి గంగమ్మ, గంగారపు చిలకమ్మ, లక్ష్మమ్మ, ఆదామ్ బీ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకులు ఉపాధ్యక్షులు దాసరి శీను, ప్రధాన కార్యదర్శి మామిడి స్టాలిన్, శ్రావణపల్లి లలిత, నకరికంటి వెంకన్న, లక్కపాక సైదులు, పెన్ పహాడ్ మండల ఇన్చార్జ్ శ్రావణ్, పిడమర్తి ఉపేందర్, అనుముల పూరి సునీత, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేమంతా నడిపే కారు గుర్తుకే మా ఓటు

✍ జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ నియోజకవర్గం, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, ఉప్పల్ ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్స్ అసోసియేషన్ చెందిన సాయి కుమార్, రాజు గౌడ్, రంజిత్ లతో పాటు 150 మంది క్యాబ్ డ్రైవర్లు, ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా బండారు లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. పేద ప్రజల పాలిటి దేవుడైనటువంటి బండారు లక్ష్మారెడ్డి నుండి మా అసోసియేషన్ సభ్యులు, చాలామంది అనేక రకాలుగా సాయం పొందారంటూ, మా అవసరాలు తీర్చే నాయకుడే మాకు ఎమ్మెల్యే గా రావాలని బలంగా కోరుకుంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో తాము నడిపే కారు గుర్తుకే ఓటు వేసి, బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారితో గెలిపిస్తామని తమ సంపూర్ణ





మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అన్నివర్గాల ప్రజలు భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, వారందరికీ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగరావు ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, సీనియర్ నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్, పండ్ల కిషన్, పల్లె రాజ్ కుమార్ గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్, కోలా రవి కుమార్ గౌడ్, ఎదుల కొండల్ రెడ్డి, తిరుపతి యాదవ్, శ్యామ్ బాలు, సంతోష నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ డివిజన్ లో ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ సైన్యంతో భారీగా ప్రచారం నిర్వహిస్తుండగా, బహుజన్ సమాజ్ (BSP) పార్టీ అభ్యర్థి సుంకర నరేష్ మర్యాదపూర్వకంగా బండారి లక్ష్మారెడ్డిని కలవడం జరిగింది.

✍ జయభేరి, ఉప్పల్



ఎన్నికల ప్రచారంలో భాగంగా బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని 6వ డివిజన్ అశోక్ నగర్ లో గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ఓటర్లకు తెలియజేస్తూ.. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి చామకూర మల్లారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బిఅర్ఎస్ పార్టి అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డి, 6 డివిజన్ ఇంచార్జ్ జడిగి రమేష్ యాదవ్, Y శ్రీహరి గౌడ్, యూత్ నాయకులు ఉప్పరి విజయ్, పులకండ్ల కీర్తన రెడ్డి, ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ.. ప్రచారం నిర్వహించడం జరిగింది.

✍ జయభేరి, ఉప్పల్

# కాంగ్రెస్ కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన కార్యకర్తలు

✍ జయభేరి, మల్లాపూర్:

దశాబ్ది కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని రాత్రి, పగలు కష్టపడి పనిచేసిన మమ్మల్ని కాంగ్రెస్ పార్టీ నిండా మోసం చేసిందంటూ, కష్టపడ్డవారికి సముచిత స్థానం దక్కకపోవడంతో పార్టీ నుండి బయటకు వచ్చి, కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ తోనే తమ ఉప్పల్ నియోజకవర్గానికి భవిష్యత్ ఉందంటు, కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలతోటి లబ్ధిపొందిన మా కుటుంబాలు చాలా సంతోషంగా ఉన్నాయంటు, మేనిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యత చూసి తాము ఆకర్షితులమై, కేసీఆర్ నాయకత్వంలో పనిచేయ్యాలనే ఉద్దేశంతో.... మల్లాపూర్ డివిజన్



కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుభాష్ నగర్ కాలనీకి చెందిన 100మంది



కాంగ్రెస్ పార్టీ యువకులు, మహిళలు ఉత్సహంగా, ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ చేరికల కార్యక్రమంలో నాగ గోపాల కృష్ణ, బోనగిరి వెంకటేష్, చేగురి పరమేష్, కళ్యాణ్, నరేష్, ఉట్టిపల్లి వాసు, రామాచారీ, భరత్ కుమార్,గంగాధర్ రావు, బాలకృష్ణ, వీరారాగావులు, చేగురి మీరా, ఆవుసుల వెంకటమ్మ, ఆవుసుల సత్తమ్మ, కాలనీ సభ్యులు భారీగా చేరారు.



# విద్యార్థులను మోసం చేసిన మల్లారెడ్డికి తగిన బుద్ధి చెప్పాల్సిందే

**- పీర్జాదిగూడ నగర తెదేపా అధ్యక్షుడు కూతాడి నర్సింహ**

✍ జయభేరి, మేడిపల్లి :

మేడ్చల్ నియోజకవర్గం లో విద్యార్థి యువతను పట్టించుకోని అధికార పార్టీ మం త్రి చామకూర మల్లారెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని పీర్జాదిగూడ నగర తెదేపా అధ్యక్షుడు కూతాడి నర్సింహ అన్నారు. ఈ సందర్భంగా కూతాడి నర్సింహ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి పేరుకే విద్యా సంస్థల అధిపతి కానీ, నియోజకవర్గ విద్యారంగంలో అభివృద్ధి చేసింది శూన్యం అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా పదవిలో ఉండి అభివృద్ధి చేసింది ఏమిలేదని, ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టి నియోజకవర్గంలో ఉన్న విద్యార్థి, యువతని పట్టించుకోలేదని అన్నారు. కేవలం ఆయన స్వార్థప్రయోజనాలకోసమే అధికారాన్ని అడ్డు పెట్టుకొని పాలన సాగిస్తున్నాడని, యువతని ఏ రంగంలో కూడా ప్రోత్సహించకుండ, వారికి సరియైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం చెందిందని, ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. తమ సొంత ప్రైవేట్ యూనివర్సిటీ చేసుకోవడంపై ఉన్న కళాశాలలను ప్రేమ నియోజకవర్గంలో ఉన్న పేద విద్యార్థులపై లేదని, తన మాయమాటలతో ప్రజలను మభ్య పెడుతూ, మోసం చేస్తూ అభివృద్ధికి అడ్డంకిగా మారిన మల్లారెడ్డి ని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న తోటకూర వజ్రేష్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని, బీఆర్ఎస్, బిజెపి బూటకపు మాటలు నమ్మొద్దని అన్నారు.

## ప్రజల అపూర్వ స్పందనకు
# మంత్రముగ్ధుడైన బిఎల్ఆర్

✍ జయభేరి, మల్లాపూర్:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ముందుగా సుభాష్ నగర్ కాలనీలోని, శ్రీరామాంజనేయ స్వామి దేవస్థానంలో దర్శనం చేసుకుని ప్రచారయాత్ర ప్రారంభించారు. అటు నుండి గడపగడపకు తిరుగుతూ, అందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ, మిర్చీలు వేస్తూ, ఇస్త్రీ చేస్తూ వినూత్నంగా ప్రచారం చేశారు. అలాగే బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు స్పష్టంగా వివ



రిస్తూ, బిఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం



ఇవ్వాలని, కేసీఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రిని చేయ్యాలని, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఓటేసి భారీ మెజారిటీతో తనని గెలిపించాలని అభ్యర్థిస్తూ భారీగా ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో ఇంటింటి ప్రచారంలో మెరుపు వేగంతో దూసుకుపోతున్న బండారి లక్ష్మారెడ్డికి డివిజన్ ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభిస్తుంది. దారి పొడవున గుమ్మడికాయలతో దిష్టి తీసి, వీర తిలకాలు దిద్దుతు, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరిస్తు, బాణసంచా పేలుస్తు, మహిళా సోదరీమణులు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో డివిజన్ ప్రెసిడెంట్, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అందరూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మేడ్చల్ లో బిఆర్ఎస్ జెండా ఎగరేస్తాం

✍ జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరేస్తాం అని బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల లో స్థానిక కౌనిలర్లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తనని ఎమ్మెల్యేగా గెలిపించిన మేడ్చల్ ప్రజలకు గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధి లో బాగంగా మౌలిక వస్సతులైన రోడ్లు,డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీటి వంటి అనేక సౌకర్యాలు కల్పించామని మంత్రి మల్లారెడ్డి అన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలను పట్టించుకునే పాపాన పోలేదని మేడ్చల్ నియోజక వర్గం ప్రజలు నీటి కటకటతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని,సీఎం కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ద్వారా మంచినీటిని అందించారని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని,ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ముచ్చటగా మూడోసారి తెలంగాణలో కెసిఆర్ హ్యాట్రిక్ ముఖ్య మంత్రిగా కానున్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్, మార్కెట్ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మరి దీపిక నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, మేడ్చల్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు, ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన

**ఎన్నికల బరిలో 2,898 మంది అభ్యర్థులు**

**606 నామినేషన్లను తిరస్కరణ**

**అత్యధికంగా గజ్వేల్లో 114 మంది అభ్యర్థులు పోటీ**

**మేడ్చల్లో 67, కామారెడ్డిలో 58, ఎల్బీనగర్లో 50 మంది పోటి**

✍ జయభేరి, హైదరాబాద్ నవంబర్ 14

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల పరిశీలన కార్యక్రమం ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 606 నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. పరిశీలన తర్వాత ఎన్నికల బరిలో 2,898 మంది అభ్యర్థులు బరిలో ఉండనున్నారు. ఈ నెల 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. ఈ నెల 3న ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన విషయం తెలిసిందే.ఈ నెల 10 వరకు నామినేషన్ల కార్యక్రమం కొనసాగింది. 4798 మంది అభ్యర్థులు 5716 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నిన్నటి నుంచి నామినేషన్ల పరిశీలన కొనసాగింది. అత్యధికంగా గజ్వేల్లో 114 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఆ తర్వాత మేడ్చల్లో 67, కామారెడ్డిలో 58, ఎల్బీనగర్లో 50, కొడంగల్లో 15 మంది, బాల్కొండలో 9 బరిలో ఉండగా.. అత్యల్పంగా నారాయణపేటలో 7 మంది అభ్యర్థులు పోటీలో ఉండనున్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం కార్మికుల ఆత్మీయ సమ్మేళనం

✍ జయభేరి, మల్లాపూర్:

ఉప్పల్ నియోజకవర్గం, మల్లాపూర్ డివిజన్, వివిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో, బిఆర్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, వైస్ ప్రసిడెంట్ హమాలి శీను అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజకవర్గ కార్మికుల ఆత్మీయ సమ్మేళనానికి, ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లురి అంజయ్య తో పాటు పలువురు కార్పొరేటర్లు, కార్మిక శాఖ నాయకులు, ఉద్యమకారులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో కార్మికులకు ప్రోత్సాహకంగా అత్యధిక జీతాలు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అని గుర్తుచేశారు. కేసీఆర్ పాలనలో కార్మికులు సంతోషంగా ఉన్నారన్నారు. కార్మికులతో నాకు ప్రత్యేక అనుభందం ఉందంటూ, కార్మికులను మా ట్రస్ట్ ద్వారా నిత్యం ఆదుకుంటూనే ఉన్నామన్నారు. ఎవ్వరికి ఏ సమస్య వచ్చినా నేనున్నానని సంగతి మర్చిపోవద్దన్నారు. నాకు టికెట్ వచ్చి రెండు నెలలు అయింది, టికెట్ రాగానే ఉప్పల్ నియోజకవర్గంలో కొన్ని చోట్ల ఉన్నటువంటి ఇండస్ట్రియల్ భూములను కేసీఆర్, కేటీఆర్ సహకారంతో రెసిడెన్షియల్ జోన్ లోకి తెచ్చానని గుర్తుచేశారు. మీరు నిమ్స్, గాంధీ హాస్పిటల్ పోయే అవసరం లేకుండా 100 పడకల ఆస్పత్రి మంజూరు చేపించాను. ఎన్నికలు అయిపోయాక ఆ పని మొదలవుతుందని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గానికి ఐదు లైబ్రరీలు తెచ్చానన్నారు. ఎమ్మెల్యే కాకముందే నియోజకవర్గానికి ఇంత పనులు చేస్తుంటే, రేపు ఎమ్మెల్యే అయిన తర్వాత మీకు ఎంత పని చేస్తానో మీరే ఆలోచన చేయాలి విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఒక జూనియర్ మరియు డిగ్రీ కళాశాలను తీసుకొస్తానని భరోసా ఇచ్చారు. ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నీ ఏర్పాటు చేస్తానన్నారు. దళితబంధు, బిసీబందు, గృహలక్ష్మి మొదలగు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని అర్హులైన వారందరికీ వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 400 రూపాయలకే గ్యాస్ వస్తుందని తెలిపారు.



కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా ఇది పాపులర్ స్కీం.. అన్నికుటుంబాలకు రక్షణ కవచంలా ఉంటుందన్నారు. మీ పిల్లలకు మెడిసిన్ సీటు వచ్చి, ఫీజ్ కట్టలేని పరిస్థితి ఉంటే నాకు చెప్పండి నేనే కడతానని హామీ ఇచ్చారు. కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటనంటూనే, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతలు ముఖ్య నాయకులు, ఉద్యమకారులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి




## మేడ్చల్ లో ఉపాధ్యాయుల మందు విందు

**జయభేరి, మేడ్చల్ :**

కండ్లకోయ చౌరస్తా సమీపంలోని నిమ్మల కన్వెన్షన్ లో ఓ పార్టీ అభ్యర్థి ఉపాధ్యాయులకు విందు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు. ఓ ప్రముఖ ఉపాధ్యాయ సంఘం నేతల సమన్వయం. ఎన్నికల విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు మందు, విందు పార్టీ ఇవ్వడం పై చాలా అనుమానాలు వక్తమవుతున్నాయి. ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ప్రసన్నం చేసుకోవడం వలన ఎవ్వరు ఓటర్లు వచ్చినా, ముఖ్యంగా వృద్ధులు వస్తే కారు గుర్తుపై ఏపించాలనే కుట్రలో భాగంగా నే ఉపాధ్యాయులకు మందు, విందు ఏర్పాటు చేసినట్లు సమాచారం.





## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు దుస్తుల పంపిణి

**జయభేరి, మేడ్చల్ :**

నిరుపేదలకు ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కొంపల్లి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కె.సుమన్ అన్నారు.గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో రోటరీ క్లబ్, సేవ భారతి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పెట్ బషీరాబాద్ ఎస్ఐ ప్రవీణ్,మున్సిపల్ కమిషనర్ వేముల రాములు హాజరై రోటరీ క్లబ్ నిర్వాహకులను అభినందించారు. అనంతరం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సుమన్ మాట్లాడుతూ తాము సంపాదించిన దానితో తృప్తి చెందకుండా ప్రతిఒక్కరు తమ వంతుగా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఆయన తెలిపారు. కుటుంబం పెద్దను కొల్పుయిన చిన్నారులను మా వంతుగా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రెటరీ రాహుల్,సభ్యులు పరగ్ షా, ఆర్కె గుప్త, సురోష్, జనాథ్, జ్యోతి, శ్వేతా, రమేష్,సేవ భారతి ప్రముఖ్ బట్టికడి హనుమంతరావు, ముక్కిడిగాళ్ళ మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## పార్టీ కోసం పనిచేసే వారికి తప్పకుండా అవకాశాలు కల్పిస్తాం

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన కౌడే వెంకటేష్ మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ బి సి సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా కౌడే వెంకటేష్ కురుమకి నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి చామకుర మల్లారెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాసురాది భాస్కర్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బ రామస్వామి ముదిరాజ్, మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శానాల విష్ణు చారి, మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ బి సి సెల్ అధ్యక్షులు మండల రవి కుమార్, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కౌడే నాగేందర్ కురుమ, పెంజర్ల భాస్కర్ యాదవ్, ఉద్దెమర్రి రాజు, నాచారం బాల మల్లేష్, కౌడే శ్రీశైలం, నాచారం మహేష్,మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, తెలంగాణ ఉద్యమ కారులు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చెయ్యాలి

**జయభేరి, ఏ.ఎస్.రావు నగర్:**



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఏ.ఎస్.రావు నగర్ డివిజన్, నార్త్ కమలానగర్, ఏపీఎస్ క్వార్టర్స్, భవాని నగర్ కాలనీలలో మీదుగా బిఆర్ఎస్ సైన్యంతో ఇంటింటికి తిరుగుతూ భారీగా ప్రచారం చేస్తున్న బండారి లక్ష్మారెడ్డికి, డివిజన్ ప్రజలు శాలువాలతో సత్కరిస్తు, మహిళా సోదరీమణులు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలని, ప్రవేశపెట్టిన మేనిఫెస్టో మరియు మహిళా సాధికారత గురించి ప్రజలకు స్పష్టంగా వివరిస్తూ, కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు



చెప్పే అమలు కానీ హామీలను నమ్మి మోసపోయి గోసపడద్దంటూ, తెలంగాణకు కెసిఆర్ శ్రీరామరక్ష అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే, కెసిఆర్ గారు మూడవసారి ముఖ్యమంత్రిగా కావాలని, అందుకు ప్రతీఒక్కరు ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓట్లన్నీ మల్లారెడ్డి కే ప్రమాణ పూర్వకంగా తీర్మానం

**జయభేరి, మేడిపల్లి :**

మేడ్చల్ నియోజకవర్గం లో సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది. అభివృద్ధి, సంక్షేమం లో మేడ్చల్ నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తున్న చామకూర మల్లారెడ్డి కి అండగా ఉంటామని తీర్మానాలు చేస్తున్నారు. ఇవాళ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాయి బ్రాహ్మణ సంఘం ఏర్పాటు చేసిన వార్షిక సమావేశంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కౌడే పోచయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం కమిటీ సభ్యులు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి కి పూర్తి మద్దతుగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. తమ ఓట్లన్నీ మూకుమ్మడిగా మల్లారెడ్డి కే వేస్తామని ప్రమాణ పూర్వకంగా తీర్మానం చేశారు. కేసీఆర్ పాలనలోనే తమకు అన్ని




విధాలా న్యాయం జరిగిందని, మల్లారెడ్డి నాయకత్వం లోనే మేడ్చల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి పథం లో పయనిస్తోందని నాయి బ్రహ్మణులు వెల్లడించారు. ఈ సమావేశంలో నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు N శ్రీనివాస్, అధ్యక్షులు రాయగిరి యాదగిరి, ప్రధాన కార్యదర్శి పయ్యావుల వీరాస్వామి తో పాటు కుల పెద్దలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నిజాయితీగా పనులు జరగాలంటే సుదర్శన్ రెడ్డిని ఆశీర్వదించండి

**జయభేరి, ఘట్కేసర్ :**

మేడ్చల్ నియోజకవర్గంలో బోడుప్పల్ నుంచి ఘట్కేసర్ వరకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ k.లక్ష్మణ్, మేడ్చల్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో సుదర్శన్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ప్రజలను కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజలకు సేవ నాయకులను ఎన్నుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పాలనలో అన్నిరంగాల్లో అవినీతి కూరుకు పోయిందని మండిపడ్డారు. నాయకుడు నీతి నిజాయితీగా పనిచేస్తే, ఉద్యోగు





లు సైతం వివిధ పనుల కోసం వచ్చే ప్రజల నుండి డబ్బులు ఆశించకుండా పనిచేస్తారని, అటువంటి అవినీతి లేని ఒక్క రూపాయి ఆశించకుండా పనిచేసి పెట్టే బాధ్యత బిజెపి పార్టీకే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో టూరిస్టులుగా వచ్చి ఇక్కడి నుంచి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్లకు ఓట్లు వేసి ఉద్దేశంలో ప్రజలు లేదని ప్రజలు బాగుపడాలంటే కమలం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మీడియా ద్వారా తెలియజేశారు.

## మేడ్చల్ బిడ్డగా ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**జయభేరి, ఘట్కేసర్ :**

మేడ్చల్ నియోజకవర్గ ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్, మరిపల్లి గూడా గ్రామాల్లో మండల అధ్యక్షుడు ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో గడప గడపకు బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా అన్ని పార్టీల నాయకులకు అవకాశం కల్పించారు ఒక్కసారి మీ స్థానిక నాయకున్ని ప్రజల కోసం అనునిత్యం పాటుపడే వ్యక్తిగా మీ ముందే ఉండి నీకోసం పాటుపడే వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించాలని ఎన్నికల్లో అక్కడ మెజార్టీతో గెలిపించాలని





బిజెపి పార్టీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పలువార్డులలో తిరుగుతూ ప్రతి ఓటర్ను కలిసి కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంతో మందికి అవకాశం ఇచ్చినప్పటికీ కూడా మేడ్చల్ అభివృద్ధి చేయలేదని విమర్శించారు ఒక్కసారి. అవకాశం కల్పిస్తే మేడ్చల్ రూపురేఖలు మారుస్తానని ఏదులాబాద్, మర్పల్లిగూడెం సభలో ప్రసంగించారు.



## హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆర్

**జయభేరి, ఉప్పల్ :**

తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సకినాల ప్రసాద్ నేత తెలంగాణ రాష్ట్రంలో సారత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం రావాలని కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావాలని.. ఉప్పల్ నియోజకవర్గంలో బండారు లక్ష్మారెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని.. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని మొక్కు లు చెల్లించుకుని. తలనీలలో సమర్పించడం జరిగింది.



## ప్రజలకు అండగా ఉంటా..

**జయభేరి, ఘట్కేసర్ :**

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండల్లోని ఔషపూర్, అంకుశాపూర్ గ్రామాలలో బిజెపి మండల అధ్యక్షులు ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డంపింగ్ యార్డ్ లు, స్మశానవాటికలు, రైతు వేదికలు, ఉచితరేషన్ బియ్యం, ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరిగిందని. రాష్ట్ర ప్రభుత్వం కల్లిబెల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుందని. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుటుంబ పార్టీలను వాళ్ల లబ్ధి కోసమే రాజకీయం చేస్తున్నారని 60 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్,10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీలు పరిపాలించిన రాష్ట్రం ఏ అభివృద్ధి జరగలేదని రాష్ట్రంలో రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇప్పటివరకు మంజూరు చేయలేదని బడుగు బలహీన వర్గాలను ఉన్నత స్థాయికి తీసుకొచ్చిన ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని మేడ్చల్ నియోజక వర్గ ప్రజలకు అండగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఇప్పటికన్నా మార్పు రావాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు



# ఎదిరించేవారు లేకపోతే.. బెదిరించే వాడిదే రాజ్యం

- బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా
- పలు తండాల్లో జోరుగా సాగిన ప్రచారం
- బ్రహ్మారథం పట్టిన తండావాసులు
- బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గం చివ్వెంల మండలం మంగలి తండా, వాల్య తండా, జగన్ తండా గ్రామాలలో మంగళవారం బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి తండాలో జానయ్య యాదవ్ కు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి బ్రహ్మారథం పట్టారు. ఈ సందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికలలో సరైన అభ్యర్థినీ ఎన్నుకొని ఓటు వేయాలని కోరారు. ఓట్లు వేసిన నాయకులను ఎదిరించకపోతే బెదిరించి రాజ్యపాలన చేస్తారని అన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు న్యాయం చేయాలని కోరితే అక్రమ కేసులు బనాయించి మంత్రి జగదీశ్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి జగదీశ్ రెడ్డి ఆగడాలను అరికట్టడానికి నేను మారానని అలాగే మనం మారి మనతోనే మార్పు కోరుకోవాలని సూచించారు.





గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గానికి చెందని వారిని కూడా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు గెలిపించారని ఈసారి స్థానికుడైన జానయ్యకు ఓటేసి గెలిపించుకోవాలని కోరారు. సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం 200 మంది బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారి సమక్షంలో బిఎస్పి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ షేక్ హుస్సేన్ , మధు, నవీన్, శివ, కిరణ్, ఉపేందర్, శ్రీకాంత్, వరుణ్, నగేష్, సునీల్, నాగేశ్వర్, జగన్, వీరు, దసరు, మహేందర్, వెంకమ్మ, శారద, చావలి బుజ్జి, కాంతమ్మ, సాలమ్మ, మంగమ్మ, లక్ష్మి తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఐలాపురం సర్పంచ్ బోడబట్ల సునీత శ్రీను, మాజీ ఎంపిటిసి గడ్డం సైదులు, సుంకర బోయిన రాజు, దేశబోయిన సురేష్, చింతకాయల జానయ్య ధరావత్ శంకర్, భానోతు లింగ, శివ, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యానగర్ లో ఇంటింటి ప్రచారం

**జయభేరి, సూర్యాపేట :**

ఇంటింటి ప్రచారం నిర్వహించిన గండూరి పావని కృపాకర్. ఎలక్షన్ ప్రచారంలో భాగంగా బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్, గండూరి పావని కృపాకర్ 44 వార్డు సూర్యాపేట విద్యానగర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు ఆశా కిరణం వట్టె జానయ్య యాదవ్ బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నందున భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం చివేంలా మండల అధ్యక్షులు పరాల సాయి యాదవ్, సరిత ఉమా లక్ష్మమ్మ 44 వార్డు ప్రజలు బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చివ్వెంల మండలంలో జోరుగా ప్రచారం

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో చివ్వెంల మండలం లోని వివిధ గ్రామాల్లో ప్రచారంలో భాగంగా పర్యటించిన బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్యాపేటలో అభివృద్ధి పేరుతో 9 సంవత్సరాలలో 30 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని తెలిపారు. ఈ BRS ప్రభుత్వం నీళ్లు, నిధులు నియామకాలు, ఇంటికొ ఉద్యోగం అని నిరుద్యోగ యువతీ యువకులను నిండా ముంచింది అని పేర్కొన్నారు. గ్రూప్ 1, గ్రూప్2 నోటిఫికేషన్ రద్దు అవడం పేపర్ లీకేజీలు brs ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్యా అని తెలిపారు. అన్యాయాన్ని ప్రశ్నించినందుకు ఒక్కరోజులోనే నాపై 75 కేసులు పెట్టడం సిగ్గుచేటని పేర్కొన్నారు. జరగబోయే ఎన్నికల్లో బహుజన బిడ్డని ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సుంకరబోయిన రాజు, గడ్డం సైదులు, దేశబోయిన సురేష్, బోడుప్పట్ల శీను, చింతకాయల జానయ్య, పచ్చిపాల నవీన్, చింతకాయల కృష్ణ , నిమ్మనగోటి జానయ్య, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## బిడ్డ కోసం తల్లి ఆరాటం ఐలమ్మ పోరాటం

**జయభేరి, సూర్యాపేట :**

బహుజన్ సమాజ్ పార్టీ కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించిన వట్టె ఐలమ్మ యాదవ్. ఎలక్షన్ ప్రచారంలో భాగంగా బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ మాతృమూర్తి వట్టె ఐలమ్మ యాదవ్ 2 వార్డు కుడకుడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు ఆశా కిరణం నా కుమారుడు వట్టె జానయ్య యాదవ్ బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నందున భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అవుదొద్ది శ్రీకాంత్, గోటేటి మంగమ్మ రెండవ వార్డు ప్రజలు బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజులకు బిఎస్పి అండ జానయ్యా యాదవ్

### బీఎస్పీలో అనాజీపురం నుంచి ముదిరాజ్ ల చేరిక

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గంలోని పెన్ పహాడ్ మండలం అనాజీపురం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు 100 మంది టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి మంగళవారం బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో బిఎస్పి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి స్వాగతించారు. బి ఎస్ పి పార్టీలో చేరిన వారిలో నూకల రవి, భైరవబోయిన నవీన్, నూకల సైదులు, నూకల అంజయ్య, అలవాల నరేష్, నూకల వీరస్వామి, దాసరి లింగయ్య, కాశబోయిన లచ్చయ్య, కాశ బోయిన మట్టయ్య, దాసరి మత్తయ్య కాశ బోయిన ఏసు, నూకల లింగయ్య సైదులు కాశ బోయిన వెంకన్న నూకల కాశీ అలువాల నాగరాజు అలువాల సైదులు ఆశ బోయిన జోసెఫ్ ఆశ పోయిన రాజమ్మ దాసరి యశోద నూకల శైలజ నూకల జయమ్మ నూకల నాగమ్మ నూకల వెంకమ్మ నూకల సుభద్ర తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు లక్కపాక సైదులు, నకరికంటి వెంకన్న, పరుపుల అనురాగ్, లక్కపాక ఠాగూర్ శశి తదితరులు పాల్గొన్నారు.







## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గం సూర్యాపేట పట్టణం 19వ వార్డు భగత్ సింగ్ నగర్ చెందిన నాంపెల్లి కృష్ణ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ నాయకత్వం లో సూర్యాపేట పట్టణ ఇంచార్జ్ గండూరి కృపాకర్ సమక్షంలో పార్టీ లో చేరారు.



## కోమటికుంట నుంచి బిఎస్పి లోకి చేరికలు

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గం సూర్యాపేట పట్టణం కోమటికుంట 2వ వార్డుకు చెందిన చెవుల వంశీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి మంగళవారం బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో పార్టీ లో చేరారు. SC, ST,BC మైనారిటీలు అంతా ఏకమై ఏనుగు గుర్తు పై ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. పార్టీ లో చేరిన వారిలో దండుగుల ఉపేందర్, సిరసు వెంకన్న, దండుగుల యుగంధర్, శీలం శివ, గోగుల శ్రీకాంత్, చెవుల మల్లయ్య, గోగుల మహేష్, గోగుల భరత్, ఈర్ల మల్లికార్జున్, గుడిసె లింగస్వామి, దండగుల నాగరాజు, అంతటి సాయి గణేష్, శ్రవణ్ కుమార్, గౌని రమేష్, సతీష్ సంపత్, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మాల ధారణ స్వాములకు అన్నదానం

**- అయ్యప్ప మాలలు భక్తి భావాన్ని, హిందూ సాంప్రదాయాన్ని పెంపొందిస్తాయి**

**- జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య**

**జయభేరి, సూర్యాపేట :**

పరమ పవిత్రంగా భావించే కార్తీక మాసం మొదటిరోజు మంగళవారం వివిధ దేవతా మాలధారణ స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యముగా భావిస్తున్నానని సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో వివిధ దేవత మాల ధారణ స్వాములకు 45 రోజులపాటు ఐదు లక్షల రూపాయల సొంత వ్యయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పవిత్రమైన కార్తీక మాసంలో మాల ధారణ స్వాములు పవిత్రంగా భోజనం వండి వడ్డించడం అభినందనీయమన్నారు మాల ధారణ స్వాములకు చేసే అన్నదానం ఎంతో సత్ఫలితాలనిస్తుందన్నారు. అయ్యప్ప మాలలు సమాజంలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు హిందూ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. అయ్యప్ప స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్పస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మీల వాసుదేవ్, అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్, కార్యదర్శి ఎలుగురి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, పైడిమర్రి కేశవులు, నరేంద్రుని విద్యాసాగర్, మట్టపల్లి రాధాకృష్ణ, గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి, జె పి టి గురుస్వామి, మిర్యాల సంపత్ మనసాని రామ్మూర్తి, మనసాని నాగేశ్వర్ రావు, మీలా వంశి, రాచకొండ శ్రీను, మంచాల రంగయ్య, భాస్కరాచారి, బజ్జూరి శ్రీనివాసు, నర్సిరెడ్డి, రాజేష్, గజ్జి ఉపేందర్, దేవరశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## మీ బతుకులు మారాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాలి

**జయభేరి, సూర్యాపేట**

స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన ఇంకా దువ్వెనలు, పినిస్సులు అమ్ముకునే నా అక్క చెల్లెలు ఎందుకు ఉన్నారు. పూరి గుడిసెలు, చిరలతో స్థానం చేయడానికి అడ్డుకట్టుకునే తడకల్లో స్థానం చేసే బిడ్డలు ఎందుకు ఉన్నారు? అందుకే బహుజన రాజ్యం రావాలి మన బ్రతుకులు మారాలి. టేకుమట్లలోబహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య సతీమణి వట్టే రేణుక యాదవ్.



## టేకుమట్ల గ్రామం నుంచి బీఎస్పీ లోకి చేరిక

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గం సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన 50 మంది యువకులు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బిఎస్పి పార్టీ సూర్యాపేట పట్టణ ఇంచార్జ్ గండూరి కృపాకర్ సమక్షంలో బిఎస్పి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో గండమళ్ల మధు, నిరుడు శ్రీను, కల్లేపల్లి పరుశురాం, ప్రవీణ్, గండమల్ల కొండల్, శ్రీను, శ్రీకాంత్, నాగరాజు, గణేష్, కల్లేపల్లి ప్రశాంత్, గోలి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



# జయభేరి సినిమా



## విక్టరీ వెంకటేష్.. సైంధవ్ చిల్డ్రన్స్ డే స్పెషల్ పోస్టర్


విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్మార్క్ చిత్రం 'సైంధవ్' 2024లో విడుదలవుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్టల్లో ఒకటి. వెరీ ట్యాలెంటెడ్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. ఈ రోజు చిల్డ్రన్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్ ని విడుదల చేశారు.పోస్టర్ లో బేబీ సారాని బైక్ పై స్కూల్ కి తీసుకెళ్తూ చిరునవ్వుతో కనిపించారు వెంకటేష్. ఇది చిల్డ్రన్స్ డే కి పర్ఫెక్ట్ పోస్టర్ గా అందరినీ అలరించింది. ఇప్పటికే విడుదలైన 'సైంధవ్ టీజర్ కు నేషనల్ వైడ్ గా ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. శైలేష్ కొలను, వెంకటేష్ని మునుపెన్నడూ లేని ఇంటెన్స్ అవతార్లో ప్రెజెంట్ చేశారని ప్రశంసలు అందుకున్నారు. నవంబర్ 21న సినిమా ఫస్ట్ సింగిల్‌రాంగ్ యూసేజ్ని లాంచ్ ద్వారా మ్యూజికల్ జర్నీని కిక్ స్టార్ట్ చేయనున్నారు మేకర్స్. సెన్సేషనల్ కంపోజర్ సంతోష్ నారాయణన్ ఈ చిత్రం కోసం చార్ట్ బస్టర్ ఆల్బమ్ ని కంపోజ్ చేశారు. నిహారిక ఎంటర్టైన్మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి గ్రాండ్ గా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్.మణికందన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, గ్యారీ బిహెచ్ ఎడిటర్.నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, బేబీ సారా, జయప్రకాష్లు ఈ సినిమాలో ఇతర ముఖ్య తారాగణం. కిషోర్ తాళ్లూరు సహ నిర్మాత. 'సైంధవ్' జనవరి 13, 2024న అన్ని దక్షిణ భారత భాషలు, హిందీలో విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయప్రకాష్.



## దేనికైనా టైమ్ రావాలి!

తల్లి అయిన తర్వాత మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చింది కాజల్ అగర్వాల్. రావడం రావడమే 'భగవంత్ కేసరి'తో భారీ విజయాన్ని అందుకుంది. ఈ విషయం గురించి ఇటీవలే ఓ బాలీవుడ్ ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలను చెప్పుకొచ్చింది కాజల్. 'నేను రీఎంట్రీ ఇవ్వాలనుకున్న తర్వాత ఏ తరహా సినిమాలతో ఎంట్రీ ఇస్తే బావుంటుంది? అనే విషయంపై కొన్ని రోజులు తర్జనభర్జన పడ్డాను. అనుకోకుండా 'భారతీయుడు2' అవకాశం తలుపుతట్టింది. అందులో నా పాత్ర సాధారణమైంది కాదు. ఆ పాత్ర కోసం 'కలరి పయాట్టు' అనే యుద్ధ విద్యను నేర్చుకున్నాను. చాలా కష్టపడ్డాను. ఆ సమయంలోనే 'సత్యభామ' ప్రపోజల్ వచ్చింది. అది లేడీఓరియంటెడ్ సబ్జెక్ట్. కథ బావుంది. ఆ సినిమా కోసం మార్షల్ ఆర్ట్స్‌నేర్చుకోవాల్సి వచ్చింది. ఈ రెండే నా రీఎంట్రీ మూవీస్ అని ఫిక్సయ్యాను. కానీ అనుకోకుండా 'భగవంత్‌కేసరి' చేయాల్సి వచ్చింది. అనిల్ నాకు మంచి ఫ్రెండ్ కావడం, ముఖ్యంగా బాలయ్యసార్ సినిమా కావడంతో మంచి అవకాశం వదులుకోవడం దేనికని ఓకే చెప్పాను. నా అదృష్టమేమోగానీ, పెద్ద విజయంతో నా సెకండ్ ఇన్నింగ్స్ మొదలైంది. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో ఇప్పుడు భారతీయుడు2, సత్యభామ చేస్తున్నాను. మనం నిమిత్తమాత్రులం. మనకు ఏ టైమ్‌లో ఏది కరక్టో, దాన్ని దేవుడే ఇస్తాడు. గాడ్ ఈజ్ గ్రేట్' అంటూ చెప్పుకొచ్చింది కాజల్.

## ఆదికేశవ రన్‌టైం ఎంతో తెలుసా..?



టాలీవుడ్ యాక్టర్ పంజా వైష్ణవ్ తేజ్ కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ ఆదికేశవ. పక్కా మాస్ యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా PVT 4గా వస్తోన్న ఈ చిత్రానికి శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. ఆదికేశవ నుంచి మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఆదికేశవలో పెళ్లి సందD ఫేం శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా..బీస్ట్ ఫేం అపర్ణా దాస్, జోజు జార్జ్ ఇదర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అంతా తవ్వేశారు.. మా గుడి జోలికి మాత్రం రాకండయ్యా.. శివుడికి కోపమొస్తే ఊరికి మంచిది కాదని విధ్వంసం సృష్టించేందుకు వచ్చిన రౌడీలతో పూజారి అంటుండగా.. వైష్ణవ్ తేజ్ ఆ రౌడీల అంతు చూసే యాక్షన్ సన్నివేశాలతో సాగే ఆదికేశవ గ్లింప్స్ వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. వైష్ణవ్ తేజ్ ఈ సారి పక్కా యాక్షన్ మాస్ అవతార్‌లో కనిపించబోతున్నట్టు గ్లింప్స్ వీడియోతో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్ మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా రన్‌టైం వార్త బయటకు వచ్చింది. తాజా అప్‌డేట్ ప్రకారం ఆదికేశవ రన్ టైం 2 గంటల 10 నిమిషాలు. రక్తికట్టించే స్క్రీన్ ప్లే, ఎంగేజింగ్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా సినిమా ఉండబోతుందట. ఇప్పటికే ఈ మూవీ నుంచి హే బుజ్జి బంగారం మెలోడీ ట్రాక్‌ను విడుదల చేయగా.. అందమైన లొకేషన్లలో హీరోహీరోయిన్ల మధ్య వచ్చే ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది.

## ఈ నెల 24న `సౌండ్ పార్టీ`

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం 1గా రూపొందిన చిత్రం `సౌండ్ పార్టీ`. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. జయ శంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు. ఈ చిత్రం టీజర్, పాటలు ఇప్పటికే విడుదలై టాలీవుడ్ లో గట్టిగానే సౌండ్ చేస్తున్నాయి. ఇప్పటికే సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు రేకెత్తించిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ అధినేత రవి పోలిశెట్టి మాట్లాడుతూ...`` ఇప్పటికే విడుదలైన మా `సౌండ్ పార్టీ` చిత్రం టీజర్ , సాంగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేశాయి. బిజినెస్ పరంగా కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. టీజర్ లోని డైలాగ్స్ , వీజే సన్ని , శివన్నారాయణ కెమిస్ట్రీ బాగా కుదిరిందంటున్నారు. ప్రజంట్ ఆడియన్స్ ఫన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రాలను బాగా ఆదరిస్తున్నారు.. అదే తరహాలో తెరకెక్కిన మా చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారన్న నమ్మకంతో ఉన్నాం. వరల్డ్ వైడ్ గా ఈ నెల 24న గ్రాండ్ గా సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నాం`` అన్నారు. సమర్పకుడు జయ శంకర్ మాట్లాడుతూ...``పాటలు, టీజర్ సినిమాను ఇప్పటికే పబ్లిక్ లోకి తీసుకెళ్లాయి. సినిమా అంతా పూర్తయింది. దర్శకుడు సంజయ్ శేరికి ఏ నమ్మకంతో అయితే సినిమా ఇచ్చామో దాన్ని నిలబెట్టుకున్నాడు. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే విధంగా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తీశాడు. ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆదరిస్తారని నమ్ముతున్నాం`` అన్నారు. దర్శకుడు సంజయ్ శేరి మాట్లాడుతూ...``నిర్మాతలు ఇచ్చిన ఫ్రీడంతో సమర్పకులు జయ శంకర్ సపోర్ట్ తో సినిమాను అనుకున్న విధంగా తీయగలిగాను. ఇటీవల సినిమా చూసి యూనిట్ అంతా హ్యాపీగా ఫీలయ్యాం. మా చిత్రానికి పని చేసిన నటీనటులు, టెక్నీషియన్స్ ఇచ్చిన సపోర్ట్ వల్లే ఒక మంచి సినిమా చేయగలిగా. ఇప్పటికే టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 24న వస్తోన్న సినిమాకు కూడా అదే రెస్పాన్స్ వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. శివన్నారాయణ, అలీ, సప్తగిరి, థర్టీ ఇయర్స్ పృథ్వి, 'మిర్చి' ప్రియ, మాణిక్ రెడ్డి, అశోక్ కుమార్, కాదంబరి కిరణ్, 'జెమిని' సురేష్, భువన్ సాలూరు, 'ఐ డ్రీమ్' అంజలి, ఇంటూరి వాసు, చలాకి చంటి, ప్రేమ్ సాగర్, ఆర్.జె. హేమంత్, శశాంక్ మౌళి, త్రినాధ్, కృష్ణ తేజ తదితరులు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com